
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం 6 జూన్ 2026 పేజీలు: 6



## కూసుమంచి డీసీసీబీ ఆకస్మిక తనిఖీ సీఈఓ ఎన్వీ ఆదిత్య



డిపాజిట్ల పెంపుపై ప్రత్యేక దృష్టి
గోల్డ్ లోన్ల ప్రచారానికి ఉద్యోగులకు సూచనలు
కల్లూరుగూడెం సొసైటీ పనితీరుపై సమీక్షరైతులకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు.



# రోహిణి కార్తెలో 'ఎండల' ప్రతాపం..

### కరువైన వానలు, ఆందోళనలో రైతాంగం
### కార్తె ముగుస్తున్నా కానరాని వానలు.. సాగని ముందస్తు సాగు పనులు

నేలకొండపల్లి, జూన్ 5 ప్రజా జ్యోతి రోహిణి కార్తె ప్రవేశించినా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో యాసంగి, ముందస్తు ఖరీఫ్ సాగు పనులపై ఆధారపడ్డ అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. "రోహిణి కార్తెలో రోళ్లు పగులుతాయి" అన్న సామెతకు తగ్గట్టుగానే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడే తప్ప, ఆకాశం వైపు చూస్తున్న రైతు కళ్లకు ముసురు ముఖం చాటేసింది. ? సాధారణంగా రోహిణి కార్తె ప్రారంభం కాగానే రైతులు ముందస్తుగా విత్తనాలు చల్లుకోవడం, నారుమళ్లు పోసుకోవడం వంటి పనులు చేస్తుంటారు. కానీ, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి.?పడిపోతున్న భూగర్భ జలాలు: ఎండల తీవ్రతకు తోడు వర్షాలు లేకపోవడంతో బావులు, బోరుబావుల్లో నీటి మట్టాలు క్రమంగా



## సమాజానికి కమ్యూనిస్టులే రక్ష

### అవకాశవాదులకు తెలంగాణలో స్థానం లేదు
### సిపిఐ జనరల్ బాడీ సమావేశంలో కూనంనేని



## పచ్చదనం పెంచుదాం...
# కాలుష్యాన్ని తగ్గిద్దాం

### మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత



# కూసుమంచి డీసీసీబీ ఆకస్మిక తనిఖీ సీఈఓ ఎన్వీ ఆదిత్య

పాలేరు ఆర్.సి జూన్ 05 ప్రజా జ్యోతి
కూసుమంచి మండల కేంద్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డీసీసీబీ శాఖను బ్యాంకు సీఈఓ ఆదిత్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు వ్యాపారాభివృద్ధి, డిపాజిట్ల సేకరణ, రుణాల మంజూరు, ఖాతాదారులకు అందిస్తున్న సేవలు, నగదు లావాదేవీల వివరాలను సమీక్షించారు.అనంతరం బ్యాంకు అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో సీఈఓ ఆదిత్య మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి డిపాజిట్లే ప్రధాన బలమని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి డిపాజిట్ల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామీణ ప్రాంత ప్రజలను బ్యాంకింగ్ సేవల వైపు ఆకర్షించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.బ్యాంకు ద్వారా అందిస్తున్న బంగారం ఆభరణాల రుణాలు గోల్డ్ లోన్స్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఈ సేవలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం ఖాతాదారులు గోల్డ్ లోన్లను సద్వినియోగం చేసుకునేలా బ్యాంకు సిబ్బంది చొరవ తీసుకోవాలని ఆదేశించారు. అలాగే డిజిటల్ బ్యాంకింగ్ సేవల వినియోగాన్ని పెంచి ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.అనంతరం సీఈఓ కల్లూరుగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ)ని సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సూపర్వైజర్ కొంగర వేణు, సొసైటీ ఇన్‌చార్జి శేఖర్ తో సమావేశమై సొసైటీ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. రైతులకు అందిస్తున్న పంట రుణాలు, ఎరువులు, విత్తనాల సరఫరా, రుణాల రికవరీ, సభ్యుల నమోదు, డిపాజిట్ల సేకరణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.సహకార సంఘాలు గ్రామీణ రైతాంగానికి వెన్నెముకలాంటివని, రైతులకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. రుణాల పంపిణీలో పారదర్శకత పాటించడంతో పాటు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సొసైటీ వ్యాపారాభివృద్ధి, సభ్యుల సంఖ్య పెంపు, ఆర్థిక లావాదేవీల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.
సహకార వ్యవస్థ బలోపేతానికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సీఈఓ పేర్కొన్నారు. ఈ తనిఖీలో బ్యాంకు అధికారులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోహిణి కార్తెలో

# 'ఎండల' ప్రతాపం..

పడిపోతున్నాయి. వర్షాల జాడ లేకపోవడంతో విత్తనాలు నాటితే మొలకెత్తుతాయో లేదో అన్న భయంతో మెజారిటీ రైతులు దుక్కులు దున్నేందుకు కూడా సాహసించడం లేదు.?గత ఏడాది పండిన పంటకు ఆశించిన ధర రాక ఇబ్బంది పడ్డ రైతులకు, ఈ ఏడాది సీజన్ ప్రారంభంలోనే వాతావరణం సహకరించకపోవడం పెద్ద దెబ్బగా మారింది.?" రోహిణి కార్తె ముగుస్తున్నా వానల ఊసే లేదు. విత్తనాలు, ఎరువులు కొనాల

3 వద్ద సందిగ్ధంలో రైతులు. సమయానికి వర్షాలు పడకపోతే నారుమళ్లు ఎండిపోయి పెట్టుబడులు అన్నీ బూడిదలో పోసిన పన్నీరవుతాయని ఆందోళన చెందుతున్న రైతులు. ? మరో కొన్ని రోజుల్లో మృగశిర కార్తె ప్రవేశించనుంది. అప్పటికైనా రుతుపవనాలు ఊపందుకుని, విస్తారంగా వర్షాలు కురిస్తేనే వ్యవసాయ పనులు ఊపందుకుంటాయి. వాతావరణ శాఖ వర్షాలు పడతాయని అంచనా వేస్తున్నప్పటికీ, ఆకాశంలో మబ్బులు రావడం, మాయమవ్వడం చూసి రైతాంగం తీవ్ర నిరాశలో మునిగిపోతున్నారు.

# సమాజానికి కమ్యూనిస్టులే రక్ష

బోనకల్, జూన్ 5 (ప్రజా జ్యోతి):
మారుతున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో సమాజానికి కమ్యూనిస్టులే రక్ష అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. భారతదేశం ఒక సంక్లిష్ట స్థితిని -ఎదుర్కొంటుందని కార్పొరేట్ల వద్ద సంపద పోగుపడుతుందని హక్కులు హరించబడుతున్నాయని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ బోనకల్ మండల జనరల్ బాడీ సమావేశం శుక్రవారం బ్రాహ్మణపల్లి గ్రామంలో జరిగింది. గ్రామ ఉప సర్పంచ్ ఏలూరి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... భారతదేశంలో కమ్యూనిస్టుల -పురోగమనం తథ్యమన్నారు. మోడీ అవకాశవాద కార్పొరేట్ అనుకూల పాలన సాగిస్తున్నారని కూనంనేని తెలిపారు. మోడీ, -అమిత్ షా లేదా ఇతర బిజెపి నాయకులు కాంగ్రెస్ కంటే కమ్యూనిస్టుల పైనే ఎక్కువగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు. మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా బిజెపి రాజకీయ లబ్ధి పొందుతుంది తప్ప బిజెపి పాలన పట్ల ప్రజల్లో సానుకూలత లేదన్నారు. ఏ ఒక్క హామీని మోడీ ప్రభుత్వం 12 ఏళ్ల కాలంలో నిలబెట్టుకోలేదన్నారు. నల్ల ధనం రప్పించడం, రెండు కోట్ల ఉద్యోగాలు, పేదల ఖాతాల్లో నగదు జమ ఇలా ఏ వాగ్దానాన్ని నిలబెట్టుకోక పోగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాల పట్ల వివక్షాపూరిత ధోరణి అవలంభిస్తుందని కూనంనేని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం సిపిఐ పోరాడుతుందన్నారు. రైతు రుణమాఫీ, మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన -డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అవకాశవాద రాజకీయాలకు తావులేదని ప్రాంతీయ విబేధాలను రెచ్చగొట్టడం ద్వారా -లబ్ధి పొందాలనుకునే వారికి సిపిఐ తగు రీతిలో సమాధానం చెబుతుందని కూనంనేని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ కాదు కదా వాడి జేజమ్మ సైతం కమ్యూనిస్టులను అంతం చేయలేరని కూనంనేని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం -పోరాడతామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బలానికి అనుగుణంగా పోటీ చేయాలని ఆయన సూచించారు. చారిత్రిక నేపథ్యం కలిగిన గ్రామాలైన బ్రాహ్మణపల్లి, కలకోట, రాపల్లి, రాయన్నపేట, మోటమర్రి తదితర గ్రామాల్లో సిపిఐకి ప్రాతినిథ్యం ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సమావేశానికి ముందు సిపిఐ పతాకాన్ని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పారుపల్లి రాఘవయ్య ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ అధ్యక్షురాలు బత్తినేని నీరజ, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తుము రోషన్ కుమార్, జక్కుల రామారావు, మండల నాయకులు పారుపల్లి -నర్సింహారావు, నాగేశ్వరరావు, వంగల నర్సింహా, కొంగర కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాలుష్యం నియంత్రణ మండలి కొత్తగూడెం పర్యావరణాన్ని ఇంజనీర్ రవీంద్ర ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు

నేలకొండపల్లి జూన్ 5

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కొత్తగూడెం పర్యావరణ ఇంజనీర్ శ్రీ రవీంద్ర ఆధ్వర్యంలో, నేలకొండపల్లి మండలంలోని అమ్మగూడెం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని అమ్మగూడెం గ్రామంలో ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం అనే అంశంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, పర్యావరణ కాలుష్యం, మానవ ఆరోగ్యంపై దాని ప్రభావం, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీసే ప్రమాదాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు.
అనంతరం మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ ఆవరణలో వృక్షారోపణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ ఏవీపీ శ్రీ వై. కోటయ్య, ఇతర అధికారులు, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది ,మరియు నేలకొండపల్లి మండలం, అమ్మగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## పచ్చదనం పెంచుదాం...

# కాలుష్యాన్ని తగ్గిద్దాం

మధిర ప్రజా జ్యోతి ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని షేర్ చేయూత మత్తు పదార్థాల పునరావాస కేంద్రంలో సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి సామినేని సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని దానివలన భవిష్యత్తు తరాలకు సహజ వనరులు ఇచ్చిన వారం అవుతామని తెలిపారు మరొక అతిథి శ్రీ శామ్యూల్ పాల్,మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ నాటే ప్రతి మొక్కను సంరక్షించాలని ప్రకృతిని కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితం పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ఇక్కడ నుండి మత్తు పదార్థాల నుండి విముక్తి పొందిన వారు రికవరీ వారియర్స్ మారి మరికొంతమందిని మార్చాలని చెప్పారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ గారు మాట్లాడుతూ చెట్టు మనకు నీడనిస్తుంది, గాలినిస్తుంది, జీవనాన్ని ఇస్తుంది. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి ప్రకృతికి తమ వంతు సేవ చేయాలి.మరొక అతిథి శ్రీ మాధవరపు నాగేశ్వరావు గారు ఉపాధ్యక్షులు తెలంగాణా రాష్ట్ర నేత్ర మరియు అవయవ దాన ట్రస్ట్ మాట్లాడుతూ ఈ దినోత్సవాన్ని 1972లో స్టాక్‌హోమ్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి మానవ పర్యావరణ సదస్సు అనంతరం ప్రారంభించారు. 1974 నుండి జూన్ 5ను ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం వాతావరణ మార్పులు, అడవుల నరికివేత, కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు వంటి సమస్యలు పర్యావరణానికి తీవ్రమైన ముప్పుగా మారాయి. ఈ సమస్యలను తగ్గించడానికి ప్రతి వ్యక్తి మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీరు మరియు విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం వంటి చర్యలు చేపట్టాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు,పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, 8వ వార్డు కౌన్సిలర్ శ్రీ యెన్నం కోటేశ్వరరావు, 1వ వార్డ్ కౌన్సిలర్ దోర్నాల శిరీష షేర్ సిబ్బంది మరియు బాధితులు పాల్గొని మొక్కలు నాటారు.

### సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కొడెం లక్ష్మీనర్సు మృతి.

కారేపల్లి, జూన్ 5, ప్రజా జ్యోతి : సింగరేణి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన సిపిఐ(ఎం)పార్టీ సీనియర్ నాయకులు కొడెం లక్ష్మీ నర్సు(60) శుక్రవారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న లక్ష్మీనర్సు పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. అమరజీవి ఏలూరు లక్ష్మీనారాయణ నాయకత్వంలో లక్ష్మీనర్సు తన అన్న కొడెం అనంత రాములు తో కలిసి పూర్వ ఇల్లందు డివిజన్ లో సీపీఐ(ఎం)నిర్వహించే ప్రజా పోరాటంలో చురుకైన పాత్ర పోషించారు. మధిర మాజీ శాసనసభ్యులు అమరజీవి బోడెపుడి వెంకటేశ్వరరావు కారు డ్రైవర్ గా కామ్రేడ్ కొడెం లక్ష్మీనర్సు సుదీర్ఘకాలం పనిచేశారు. లక్ష్మీనర్సు భార్య పద్మ గతంలో మృతి చెందింది. లక్ష్మీనర్సు మృతదేహంపై నాయకులు సిపిఐ(ఎం)పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులైన కుమార్తెలు స్వాతి, రాణి లకు సానుభూతిని తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారం



జి.ఎం చింతల శ్రీనివాసరావు



**సత్తుపల్లి జూన్05(ప్రజా జ్యోతి)**

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జి.ఎం చింతల శ్రీనివాసరావు ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు కార్యాలయ ఆవరణలో పలు రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారమని, మొక్కలు పెంచి వాతావరణ సమతుల్యత కాపాడడంలో సింగరేణి సంస్థ ముందడుగు వేస్తుందని అన్నారు. వనాలుగా అభివృద్ధి చెందే మొక్కల విత్తనాలు కొనుగోలు చేసి వాటిని నర్సరీలలో మొక్కలుగా అభివృద్ధి చేసి పరిసరాలలో పెంచే విధంగా సింగరేణి చర్యలు చేపడుతుందని వివరించారు. యూనియన్ వైస్ ప్రెసిడెంట్ బి.కోటేశ్వరరావు మాట్లాడుతూ మానవాళికి ఉచితంగా ప్రాణవాయువు అందిస్తున్న మొక్కలను పెంచడం ప్రతి పౌరుడి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. మనిషి జీవితంలో జరుపుకునే ప్రతి శుభకార్యానికి మొక్కను నాటి సంస్కృతిని అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ,ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ తోట సత్యనారాయణ,సివిల్ ఇంజనీర్ రవికుమార్, సంక్షేమ అధికారిని కావ్య,ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్,ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ సీతారామరాజు, ఏఐటియుసి పిట్ సెక్రటరీ నరసింహ రావు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత కుటుంబ సలహా కేంద్రం ప్రారంభం

### ప్రారంభించిన మండల తహసిల్దార్ చల్లూరి సుధాకర్



బోనకల్, జూన్ 5 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని శుక్రవారం మండల తాహసిల్దార్ చల్లూరి సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ... కుటుంబ కలహాల కు సంబంధించి ఈ కేంద్రంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కేంద్రం ఐసిడిఎస్, మండల అభివృద్ధి శాఖ. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. వారానికి మూడు రోజులపాటు కౌన్సిలింగ్ నిర్వహణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కుటుంబాల్లో చిన్న చిన్న అపార్ధాలు, పెద్ద సమస్యలుగా మారకుండా ఉండటానికి ముందుగా పరిష్కారం చేసే విధంగా ఈ కుటుంబ సలహా కేంద్రం పనిచేస్తుందని తెలిపారు . ఈ కేంద్రంతో కుటుంబ విలువలు, పరస్పర గౌరవం సామరస్యంతో పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలకు ఉచితంగా సలహాలు అందించేందుకు కుటుంబ సలహా కేంద్రం ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు. మహిళలు, యువత, కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. సమాజంలో శాంతియుతమైన వాతావరణం నెలకొల్పడంలో మీ కుటుంబ సలహా కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రురావత్ రమాదేవి, బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి ,ఉప సర్పంచ్ బానోతు కొండ, మండల సమాఖ్య ఏపిఎం కొట్టే వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చదువే బంగారు భవిష్యత్తుకు బాట వేస్తుంది

## పాలిసెట్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన మహ్మద్ మహబూబ్ అర్ఫాజ్ అలీకి ఘన సన్మానం

### మేరాజ్ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మస్తాన్

**సత్తుపల్లి జూన్05(ప్రజా జ్యోతి)**

తెలంగాణ పాలిసెట్ -2026(పాలిటెక్నిక్) ఎంట్రన్స్ పరీక్షలో తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించి సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలు రాష్ట్ర స్థాయికి తీసుకు వెళ్ళిన సత్తుపల్లి విద్యార్థి మహ్మద్ మహబూబ్ అర్ఫాజ్ అలీ ని శుక్రవారం ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందించారు వెంగళరావు నగర్ మేరాజ్ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మస్తాన్, కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్ మహేంద్ర పాషా, మాజీ కౌన్సిలర్ షేక్ నాగుల్ మీరా, సలీం , షేక్ ఇస్మాయిల్ కరీముల్లా తదితరులు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మస్తాన్ మాట్లాడుతూ పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయవద్దని అవసరమైతే ఒక పూట పస్తు ఐనా సరే ఉండండి కానీ పిల్లలను చదివించండి అని తెలిపారు. మన జీవితాలను మార్చగల శక్తి ఒక్క చదువుకే ఉందని,విద్యార్థులలో అసాధారణ ప్రతిభ ఉంటుందనడానికి నిదర్శనం తెలంగాణ పాలిసెట్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ మహ్మద్ మహబూబ్ అర్ఫాజ్ అలీ యే నని, భవిష్యత్తులో బాగా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు.సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలు పెంచేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దలు,వెంగళరావు నగర్ వాసులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## మాతాంగి నాగరాజుకు నివాళులు అర్పించిన పలువురు కాంగ్రెస్ నాయకులు



**చింతకాని జూన్ 5ప్రజాజ్యోతి:**

చింతకాని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతంగి నాగరాజు తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు..ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారి భౌతిక కాయాన్ని సందర్శించి, పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్,మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు, నన్నక శ్రీనివాసరావు,బందెల నాగార్జున,కొప్పుల గోవిందా రావు, సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, అబ్దుల్ నబీ, మదర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల,ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చెన్నప్ప, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం, అబ్దుల్ మజీద్,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకారుడు పల్లం పిచ్చయ్యకు విజయవాడలో సత్కారం



**సత్తుపల్లి జూన్05(ప్రజా జ్యోతి)**

సత్తుపల్లి ప్రాంత ప్రముఖ చిత్రకారుడు, సృజన సాహితీ సమాఖ్య సభ్యుడు పల్లం పిచ్చయ్యను శుక్రవారం విజయవాడలో సత్కరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిద్దార్థ కాలెజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్,ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ కల్చర్ కమీషన్ తదితర సంస్థలు జాతీయస్థాయి ఆర్ట్స్ ఎగ్జిబిషన్ తోపాటు చిత్రలేఖన పోటీలు మన ప్రకృతిని మనమే కాపాడుకుందాం అనే నినాదంతో నిర్వహించారు. ఇందులో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి రెండు వందల మంది చిత్రకారులు పాల్గొనగా సత్తుపల్లి నుండి పల్లం పిచ్చయ్య హాజరయి పర్యావరణ నేపథ్యంలో చిత్రాన్ని గీసారు.అనంతరం సిద్దార్థ కళాశాల ప్రిన్సిపాల్ ఆచంట సునీత,వ్యవస్థాపకులు పి.రమేష్ పిచ్చయ్యను సత్కరించారు. ఈ సందర్భంగా సృజన సాహితీ సమాఖ్య నిర్వాహకులు గట్టే వాసు,రామకృష్ణ, ఆడమ్స్, పి.నాగేశ్వరరావు, అయ్యదేవర శేషగిరిరావు, మాదిరాజు మాలతి,మధుసూదన రాజు పిచ్చయ్యకు అభినందనలు తెలియచేసారు.

## పర్యావరణ దినోత్సవ వేడుకలు


నేలకొండపల్లి, జూన్ 5 ప్రజా జ్యోతి:

పర్యావరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ పిలుపు మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క ను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రుద్ర ప్రదీఫ్, జిల్లా ఉపాధ్యాక్షుడు నకిరికంటి వీరభద్రం, మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. రాజేశ్వరపురం మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో మొక్క నాటే కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పర్యావరణం ఇంజనీర్ రవీంద్ర, సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రీన్ వే ఎన్విరాన్మెంట్ సోసైటీ ఆధ్వర్యంలో బౌద్ధక్షేత్రం వద్ద మెక్కలు నాటారు. సర్పంచ్ వెంకటలక్ష్మి, బుద్ద విహార్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బంతే సద్దా రక్కిత, కాసాని నాగేశ్వరరావు, సోసైటీ అధ్యక్షుడు దుడ్డెల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన తహసీల్దార్‌కు ఘన సన్మానం

## బోనకల్ తాహసిల్దార్ సిహెచ్ సుధాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**బోనకల్, జూన్ 5(ప్రజా జ్యోతి):**
బోనకల్ మండల నూతన తహసీల్దార్‌గా చల్లూరి సుధాకర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం బోనకల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.మండల ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తూ, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన తహసీల్దార్ సేవా దృక్పథంతో పనిచేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.తహసీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, పార ప్రసాద్, బంధం నాగేశ్వరరావు, గుండుపనేని సుధాకర్ రావు, కాకాని శ్రీను, ఇటుకల శ్రీను, ఉద్దండు, ఏడుకొండలు, కనకయ్య , మరిదు శేషు, జరుపల శివకృష్ణ, షేక్ బాజీ, విజయ్ టైగర్, అంతోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గేటు కారేపల్లి లో పర్యావరణ దినోత్సవం

**కారేపల్లి, జూన్ 5, ప్రజా జ్యోతి:**
సింగరేణి మండల పరిధిలోని గీటికారేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా పర్యావరణ దినోత్సవ కార్యక్రమం పై సర్పంచ్ పూసం ఎల్లయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడుతూ నేడు పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతని, దానిలో భాగంగా వాతావరణాన్ని కలుషితం చేయొద్దు మనం వాడుకునే వ్యర్థ పదార్థాలలో తడి పొడి చెత్తను, సానిటరీ, వినియోగించిన మందులను వివిధ డబ్బాలలో వేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో వెయ్యాలి దానివలన భూమి వాతావరణం కలుచితం కాకుండా ఉంటుంది, అలాగనే ప్రతి ఒక్కరం బాధ్యతగా మొక్కలు నాటి పెంచాలని ఆ చెట్ల వల్ల భావితరాలకు ఉచిత ఆక్సిజన్ అందించిన వరమవుతాము. అధిక చెట్ల వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ వాతావరణం కలుగుతుంది, దానితో అధిక వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండుతాయి. రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియ దున్నితే భూమికి బలం చేకూరి అధిక పంటలు పండుటకు అవకాశం ఉంటుంది. ప్రతి ఒక్కరము వాతావరణం




పట్ల బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కే. అనూష, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు భూక్యా రమేష్, సపావట్ నాగమ్మ, అంగనవాడి ఉపాధ్యాయులు విజయ, నాగమణి, లక్ష్మి. వైద్య సిబ్బంది మల్లేశ్వరి,ఆశా వర్కర్ ఉమా, సాయిన్ని తిరుపతయ్య, గుడిపూడి నరసయ్య,చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి తిరుమలరావు, జక్కుల కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్‌లో ప్రోటాన్ ఆగ్రో కెమ్ నూతన ప్రారంభం

**- రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందించడమే లక్ష్యం**
**- ప్రోటాన్ ఆగ్రో కెమ్ ఔట్‌లెట్ ప్రారంభోత్సవానికి విశేష స్పందన**
**- రైతులకు నాణ్యమైన మందులు పంపిణీ చెయ్యండి**
**- బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ**
**- రైతులకు మందులను సరసమైన ధరలకు అందించాలి**
**-బోనకల్ మాజీ సహకార సంఘం అధ్యక్షులు గుంతకనేని సుధాకర్ రావు**

**బోనకల్, జూన్ 5(ప్రజా జ్యోతి):**
బోనకల్ మండల కేంద్రంలోని ప్రోటాన్ ఆగ్రో కెమ్ పురుగుమందుల ఔట్‌లెట్ కొత్త దుకాణం శుక్రవారం ఘనంగా పునఃప్రారంభమైంది. బోనకల్ మండల కేంద్రంలో పారా కోటేశ్వరరావు కాంప్లెక్స్ లో ప్రోటాన్ ఆగ్రో కెమ్ పురుగుమందుల దుకాణాన్ని బోనకల్ గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు, గడ్డి , కలుపు నివారణ మందులు, వివిధ రకాల పురుగుమందులు, సూక్ష్మ పోషకాలు కంపెనీ తయారీ ధరలకే అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రైతులకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి , ప్రస్తుత ఉపసర్పంచ్ బానోతు కొండ... సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు మాట్లాడుతూ,.. “వ్యవసాయమే మన దేశానికి వెన్నెముక. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం. ప్రోటాన్ ఆగ్రో కెమ్ సంస్థ బోనకల్‌లో కొత్త ప్రాంగణంలో ప్రారంభం కావడం రైతులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులను సరసమైన ధరలకు అందిస్తూ, వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ. సంస్థ నిర్వాహకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.. పార కోటేశ్వరరావు, పార ప్రసాద్, తిరుపతిరావు, జరుపల శివకృష్ణ, మరిదు శేషూ, షేక్ బాజీ, రైతులు, వ్యవసాయ రంగానికి చెందిన ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తామని నిర్వాహకులు వెల్లడించారు.



## గాలివానకు విరిగిన కొమ్మలు నాలుగు రోజులైనా పట్టించుకోని అధికారులు



**వేంసూర్ జూన్ 5 ప్రజాజ్యోతి**
వేంసూరు మండలం కొత్త చౌడవరం గ్రామంలోని ప్రధాని రహదారిపై నాలుగు రోజులుగా రహదారి పక్కనే ప్రమాదకరంగా విరిగిన చెట్టు కొమ్మలు,స్థానిక ప్రాంతంలో ఇటీవల వీచిన బలమైన గాలుల కారణంగా రహదారి పక్కన ఉన్న భారీ చెట్టు కొమ్మలు విరిగి పడిపోయాయి. అయితే ఘటన జరిగి నాలుగు రోజులు గడిచినా ఆర్‌డబీ (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) శాఖ అధికారులు ఇప్పటివరకు వాటిని పూర్తిగా తొలగించకపోవడం స్థానికుల ఆగ్రహానికి కారణమవుతోంది.విరిగిన చెట్టు కొమ్మలు రహదారి అంచున ప్రమాదకరంగా వేలాడుతూ ఉండటంతో వాహనదారులు, పాదచారులు భయాందోళనలకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించే వారికి ప్రమాదం పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు.ఇప్పటికే నాలుగు రోజులు గడిచినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైనా మరిన్ని కొమ్మలు విరిగి పడే అవకాశం ఉన్నందున వెంటనే చర్యలు తీసుకుని చెత్తాచెదారాన్ని తొలగించాలని, రహదారిని పూర్తిగా సురక్షితంగా మార్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## వైరా రింగ్ నుండి గ్రీన్ ఫీల్డ్ వరకు డబల్ రోడ్డు ఎన్నేళ్లు పోస్తారు..

**వైరా జూన్ 5 ప్రజా జ్యోతి**
వైరా పట్టణంలో రింగ్రోడ్డు సెంటర్ నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే వరకు ఒకటిన్నర కిలోమీటర్లు నాలుగు రోడ్ల రహదారి నిర్మాణానికి మూడేళ్లయినా.. పూర్తికాలేదు. సగం పూర్తిచేసిన రోడ్డు పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తేనే రోడ్డు పూర్తి చేస్తానని గుత్తేదారు తేల్చి చెప్పడంతో, దాదాపు 3 ఏళ్ళు గడిచిన రోడ్డు పనులు పూర్తిగా జరగలేదు. రవాణా వాహనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. వాహనాల రాకపోకలతో దుమ్ము విపరీతంగా రావటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.!ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో నిత్యం నెలకు నాలుగైదు సార్లు ఏదో ఒక మంత్రి తిరుగుతున్న దృశ్యం మనకు కనిపిస్తది. అయినప్పటికీ రోడ్డు అభివృద్ధి మాత్రం జరగటం లేదు. ఇదిలా ఉంటే గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారికి వాహనాల రాకపోకల గత నెలలో పర్మిషన్ ఇవ్వడంతో హైదరాబాద్, సూర్యాపేట, ఖమ్మం, ఇతర నగరాల నుంచి వచ్చే వాహనాలు వైరా రింగ్ రోడ్డు నుండి బయలుదేరి గ్రీన్ ఫీల్డ్ నుండి రాజమండ్రి వైపు ప్రయాణాలు కొనసాగుతున్నాయి. అటు నుంచి వచ్చే వాహనాలు వైరాలోనే హైవే దిగాల్సి ఉంది, రాకపోకల భారీ వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. వైరా రింగ్ రోడ్ సెంటర్ వాహనాల రద్దీకి తట్టుకోలేక ట్రాఫిక్ విపరీతంగా జామ్ అవుతుంది. ట్రాఫిక్ నియంత్రణ లేక నిత్యం వాహనాల ప్రమాదాలు గురుగుతున్నాయి. ఇటీవల కాలంలో రోడ్డు మరణాలు సంభవించిన ప్రమాదాలు జరిగాయి. ప్రమాదాల సంఖ్య పెరిగింది. మధిర రోడ్ లో ఉన్న రెసిడెన్సి గర్ల్స్ కాలేజ్, హై స్కూల్ ఉన్నాయి. ఈ స్కూల్స్ ముందు నుండి, గ్రీన్ ఫీల్డ్ వరకు రోడ్డు విరువైపులా భారీ వాహనాలను నిలిపి ఉంచుతున్నారు. దాంతో స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులు రింగ్ రోడ్ లో కనీసం సిగ్నల్స్ కూడా ఏర్పాటు చేయడం లేదు. అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా వైరా ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి రింగురోడ్డుని అత్యంత వేగంగా నాలుగు రోడ్ల కూడలి ఉన్నటువంటి రింగుని విస్తరింపజేసి, సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని స్థానికుల కోరుతున్నారు.



# కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బొగ్గుల శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారం

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి**

డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ చేతుల మీదుగా బొగ్గుల శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి నియామక పత్రం శుక్రవారం అందజేశారు. అనంతరం ఆయన మండల అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు బొందయ్య,ఏఎంసి బండారు నరసింహారావులు మాట్లాడుతూ....

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లడంలో మండల అధ్యక్షుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీపై మరింత విశ్వాసం పెంచేలా పనిచేయాలని సూచించారు.మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బొగ్గుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు,జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానన్నారు. కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.



మాజీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా పనిచేసిన తనకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం తాజా, మాజీ మండల అధ్యక్షులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరెడ్డి, మాజీ చైర్మన్ చావా రామకృష్ణ,జిల్లా యూత్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సౌజన్య,జిల్లా ఉపాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, నాయకులు అనుమోలు, కృష్ణారావు, వెంకట నరసయ్య, శీలం శ్రీనివాసరెడ్డి, ,పార్టీ సీనియర్ నాయకులు, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బొగ్గుల శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# పాలేరు నియోజకవర్గంలో మంత్రి మాట నిలబెట్టుకోవాలి.

## సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్..
## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి.

**పాలేరు ఆర్ సి జూన్ 5 ప్రజా జ్యోతి**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి మాట నిలుపుకోవాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో సిపిఎం సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుగా

పాలేరు నియోజకవర్గంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే ఇండ్లు కేటాయిస్తూ అర్హులను పక్కన పెడుతున్నారని, మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మొత్తం అవినీతిమయం, డబ్బులు ఇచ్చిన వారికి, లేదా కాంగ్రెస్ పార్టీ వారికి అర్హత లేకున్నా ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చారని ఆరోపించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మాత్రం అలా జరగకుండా నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. పాలేరు




నియోజకవర్గంలో రెండో విడత ఇందిరమ్మండ్ల ఎంపికలో అనర్హులు, అర్హత లేకున్నా కాంగ్రెస్ పార్టీ అయ్యుంటే వారికే ఇల్లు కేటాయిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, ఈ రెండో విడతలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. అనర్హులకు ఇల్లును కేటాయించి, అర్హులను పక్కన పెడితే మాత్రం పాలేరు డివిజన్ వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు,సిపిఎం మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్, పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు బిక్కసాని గంగాధర్, మండల కమిటీ సభ్యులు చీర్ల రాధాకృష్ణ,చిట్టూరి వెంకన్న, పందిరి వీరారెడ్డి, ఎర్రబోయిన సురేష్, కర్ణబాబు, జవ్వాజి శ్రీను, పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య రాష్ట్ర నాయకుడికి సన్మానం

వైరా జూన్ 5 ప్రజా జ్యోతి

ఆర్యవైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వనమా విశ్వేశ్వరరావుకి శుక్రవారం సన్మానం జరిగింది

వైరా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రాజకీయ ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావును తన నివాసంలో బిఆర్ఎస్ నాయకురాలు బానోత్ మనిషాలక్ష్మి మదన్ లాల్ మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించారు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన వనమా విశ్వేశ్వరరావుతో పాటు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర పొలిటికల్ వైస్ చైర్మన్ నూకల శ్రీనివాసరావు(వాసు)ను శాలవాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పదవికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మిట్టపల్లి కిరణ్, వనమా మల్లికార్జున,వజినేపల్లి చక్రవర్తి, ఎర్లపూడి శివశంకర్, కొల్లా రాంబాబు, గజ్జల కృష్ణమూర్తి, మిట్టపల్లి సత్యం, కొదుమూరి రవి, మిట్టపల్లి నాగేశ్వరరావు, దారా జగన్, కొమ్మిలేని శ్రీనివాసరావు, దొడ్డా సుధాకర్, రంగా సింహాద్రి, వైరా టౌన్ బిఆర్ఎస్అధ్యక్షులు అప్పం సురేష్, కారకొండ బోస్, పాముల వెంకటేశ్వర్లు, వైరా బిఆర్ఎస్ నాయకులు ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపికి డబ్ల్యూజేఐ, టీజేఏ నేతల నివాళి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్, జనంసాక్షి దిన పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇంఛార్జి కూరకుల గోపీకి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ), తెలంగాణ జర్నలిస్ట్స్ అసోషియేషన్ (టీజేఏ)నేతలు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం రఘునాధ పాలెం మండలంలోని గోపి స్వగ్రామం పాపట పల్లి వెళ్ళిన డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు, (ఎన్.ఎస్.రావు) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్,టీజేఏ జిల్లా అధ్యక్షులు నాగ స్వామి, డబ్ల్యూజేఐ ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె.కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టేకోల చిన నరసయ్య, మోడెపల్లి కిరణ్, గోగుల నారాయణ రావు,జాబిశెట్టి కుటుంబ రావు,ఏనిగండ్ల శ్రీనివాస రావు,బొడ్డుపల్లి రవీందర్, గోపి మిత్రుడు పసుపులేటి ఉపేందర్ తదితరులు ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళు లర్పించారు. గోపి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ల నేతలు గోపీతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు.

# గుడిసె రహిత గ్రామాలే ప్రభుత్వ లక్ష్యం



నేలకొండపల్లి, జూన్ 5 ప్రజా జ్యోతి:

గుడిసే రహిత గ్రామాలను తయారు చేయటమే ప్రభుత్వ లక్ష్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కోన్నారు. మండలం లోని కోనాయిగూడెం లో ఇందిరమ్మ గృహ ప్రవేశం శుక్రవారం కార్యక్రమంను ప్రారంభించారు.

గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పదేళ్ల పాటు ఏ గ్రామంలో కూడ ఒక్క ఇళ్లు ఇవ్వకపోవటంతో ప్రజలు సొంతిళ్లు లేక ఇబ్బందులు పడ్డారని పేర్కోన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఇందిరమ్మ ఇళ్ల ను శర వేగంగా నిర్మిస్తున్నారని అన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను మంత్రి శ్రీనివాసరెడ్డి మంజూరు చేయిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పధకాలను ఇంటింటి కి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు పాకనాటి కన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్, ఆనం వెంకటరెడ్డి, కొమ్మినేని విజయ??బబు, మండడి నాగశ్రీను, తోట చలపతి, సైదులు, చెరుకుపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మేక మృతి

నేలకొండపల్లి, జూన్ 4 ప్రజా జ్యోతి:

విద్యుత్ షాక్ తో ఓ మేక మృతి చెందగా...కాపరి రెప్పపాటు లో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. బాధితుడు కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని ఆచార్లగూడెం కు చెందిన మార్తి వెంకటనర్సయ్య అనే గొర్రెల కాపరి రోజు మాదిరిగానే గొర్రెల మంద ను శుక్రవారం మేతకు తీసుకెళ్లాడు. గ్రామ శివారు లో పంట పొలంలో విద్యుత్ తీగ పడి ఉంది. అది గమనించని గొర్రెల మంద తో కాపరి వెంకటనర్సయ్య అటు వైపుగా వెళ్లారు. అందులో ఓ మేక కు వైరు తగలటంతో అక్కడికక్కడే మృతి చెందింది. రెప్పపాటులో వెంకటనర్సయ్య తీగ ను తాకకుండా వెనుతిరగటంతో పాటు, మిగతా మంద ను అటు వైపు రాకుండా తరిమేశారు. దీంతో పెను ప్రమాదం 'తప్పింది. బాధిత రైతు రూ.15 వేల వరకు నష్టం వాటిల్లిందని"వాపోయారు. విద్యుత్ తీగ తెగి పంట పోలాలలో పడి ఉన్నప్పటీకీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో ప్రమాదాలు నిత్యకృత్యమవుతున్నాయి. బాధిత రైతుకు విద్యుత్ శాఖ అధికారుల నుంచి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.



# చాపల పెంపకంపై మత్స్యకారులకు అవగాహన





**పాలేరు ఆర్.సి జూన్ 5 ప్రజా జ్యోతి**

మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు ఆధ్వర్యంలో మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు సహకారంతో, భారతీయ వ్యవసాయ మరియు పరిశోధన మండలి, న్యూఢిల్లీ ఆర్థిక సహకారంతో తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్ మరియు షెడ్యూల్డ్ క్యాస్ట్ మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో చేపల పెంపకం మరియు యాజమాన్య పద్ధతులు అను అంశంపై నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం ముఖ్యఅతిథిగా బి రవీందర్ మత్స్య శాస్త్రవేత్త పాలేరు గారు నీటి నాణ్యత ప్రమాణాలు మరియు యాజమాన్యం అను అంశం పై మాట్లాడుతూ నీటి నాణ్యత ప్రమాణాలు ముఖ్యంగా రెండు రకాలుగా ఉంటాయని అవి భౌతిక మరియు రసాయనిక ప్రమాణాలు, వీటిని కావలసిన మోతాదులో ఉంచుకున్నట్లయితే మన చేపల చెరువులకు ఎలాంటి రోగాలు రాకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. నీటి నాణ్యత ప్రమాణాలను వివిధ రకాల రసాయనాలు వాడి ఏ విధంగా నిర్వహించాలో క్లుప్తంగా మన తెలంగాణ మత్స్యకారులకు వివరించారు.అదేవిధంగా క్షేత్రస్థాయిలో పంజరాలలో చేపల పెంపకం యూనిట్ మరియు దడీలలో చేపల పెంపకం యూనిట్ ను చూపించి క్షేత్రస్థాయిలో వాటి గురించి వివరించారు. సిగ నాగరాజు యంగ్ ప్రొఫెషనల్, మత్స్య పరిశోధన స్థానం పాలేరు గారు మాట్లాడుతూ చెరువులలో చేపలకు సర్వసాధారణంగా వ్యాప్తి చెందే వ్యాధుల గురించి మరియు వాటి నివారణ మార్గాల గురించి తెలంగాణ మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. బానోతు దివ్య, యంగ్ ప్రొఫెషనల్, మత్స్య పరిశోధన స్థానం పాలేరు వారు మాట్లాడుతూనాస్పాడ్ రిపోర్ట్ ఫిష్ డిసీజ్ యాప్ యొక్క విశిష్టతను తెలుపుతూ ఆ యాప్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు మరియు యాప్ ని డౌన్లోడ్ చేపించి చేపల వ్యాధులను ఎలా నివారించాలో క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల మత్స్య కార్మికులు ఆదిలాబాద్, ములుగు సూర్యాపేట, ఖమ్మం, నల్గొండ, వరంగల్, మహబూబాద్, హైదరాబాద్, పెద్దపల్లి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాల భవనాలు శర వేగంగా పూర్తి చేయాలి.



**నేలకొండపల్లి, జూన్ 5 ప్రజా జ్యోతి :**

మహిళ సంఘాల భవనాలు శర వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం లో శుక్రవారం మహిళ సంఘం భవనం ను శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మహిళల ను ఆర్థికంగా నిలిపేందుకు ప్రభత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. నూతనంగా నిర్మించనున్న భవనాలు సమస్యల పరిష్కార వేదికలుగా నిలవాలని సూచించారు. మండలం లోని భవన నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో బడి బాట ర్యాలీ లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతీ దివ్యాంగ విద్యార్థి . భవిత కేంద్రాలలో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సర్పంచ్ దండా రంగయ్య, ఉప సర్పంచ్ రాసాల నవీన్, పీఆర్.ఏఈ ప్రసాద్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా 'ముఖ్యమంత్రి సహాయ"నిధి

**64 మంది లబ్ధిదారులకు 21.28 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కూసుమంచి మండల వాసులకి ముఖ్యమంత్రి సహాయనిధి' అండ**

**పాలేరు ఆర్.సి జూన్ 5 ప్రజా జ్యోతి**

వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తుందని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు పేర్కొన్నారు.. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫార్సు మేరకు మంజూరైన 64 మంది లబ్ధిదారులకు రూ.21,28000/విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూసుమంచి లిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే కాకుండా, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందిస్తూ భరోసా కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, సీ.డి.సీ చైర్మెన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనునాయక్ , జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవి కుమార్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ ఆయా ప్రాంతాల చెందిన సర్పంచులు, నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పంట అవశేషాలు కాల్చవద్దు అంటూ రైతులకు అవగాహన కళాజాత.

**పాలేరు ఆర్.సి జూన్ 5 ప్రజా జ్యోతి**

ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ సౌజన్యంతో తెలంగాణ సాంస్కృతిక సారధి పాగి వెంకన్న టీం కూసుమంచి మండలంలోని కేశ్వాపురంలో శుక్రవారం రైతులకు అవగాహన కళాజాత నిర్వహించడం జరిగింది. పంటల్లో పడవేసిన చెత్తాచెదారంలను తగలబెట్టవద్దని సూచించారు. భూమికి అగ్గి పెట్టడం వల్ల భూసారం దెబ్బతిని అదేవిధంగా చెత్తను కాల్చడం వల్ల రోడ్డు ప్రయాణికులు ప్రమాదాలు జరుగుతున్నాయని, చెత్తకునిప్పు పెట్టడం వల్ల గాలితో ఊర్లు తగలబడుతున్నాయని రైతులకు జాగ్రత్తలు చెప్పారు. కళాజాత కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్, వ్యవసాయ శాఖ ఏఈఓ, వార్డ్ నెంబర్లు, ఉపాధి కూలీలు, పాల్గొనగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పమ్మి రవి, గోవింద గురూజీ, యంగల సుధా కుమారి, బొమ్మెరమత్యం లు ఆటపాటలతో రైతులకు అవగాహన కల్పించారు.



# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు క్రిష్ణవేణి**

**కల్లూరు జూన్ 0 5 ప్రజా జ్యోతి**

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేస్తూ ముందుకు సాగాలి అని పర్యావరణాన్ని కాపాడాలని శుక్రవారం కల్లూరు లో ప్లకార్డులతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయని, దీనివల్ల నీటి కొరత ఏర్పడుతుందని, నీటి కాలుష్యం పెరిగి ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అడవులు కాపాడాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని, పరిశ్రమల్లో వచ్చే కాలుష్యాన్ని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రముఖులు కట్టా గోపాలరావు, పీఈటీ వీర రాఘవయ్య, దోసపాటి శ్రీనివాసరావు, చావా శ్రీనివాసరావు, పాలడుగు జ్యోతి, నాగుబండి శ్రీనివాసరావు,రాయల సత్యనారాయణ, గంపల పద్మ, మేకల రవి, గొల్ల మందల విక్టోరియా రాణి, నాగ మల్లేశ్వరరావు, మోటమర్రి ప్రభాకర్, చారుగుండ్ల కిరణ్,వరలక్ష్మి, గొల్లమందల వెంకటయ్య,పాలడుగు శ్రీనివాస గాంధీ,గుర్రం వెంకటేశ్వరరావు (శ్రీను ) తదితరులు పాల్గొన్నారు.

